

# మక్కువకే రెక్కలుంటే

పోలాప్రగడ రాజ్యలక్ష్మి

బొండు మల్లెలు ఒత్తుగా పరచి ఉంచారు జాల్లు ప్రేలాడదీసిన పసికటింటి పందిరిమంచంలా తెల్లగా మిలామిలా మెరసి పోతోంది ఎదురుగుండా ఉన్న మహాసముద్రం ఉత్సాహంతో ఉవ్వెత్తుగా లేచిపడుతూన్న ఆ సముద్రపు కెరటాల అంచులపై మెరపు తీగల్ని వృష్టిస్తూన్న చందమామ. శ్రీధర్ పై తనకి ఉన్న మధుర భావనలా స్వచ్ఛంగా ఎత్తుగా ప్రకాశిస్తున్నాడు. శ్రీధర్ సమక్షంలో తనని గదిలో వదిలేసి తలుపు జేరేస్తూ పడుచు ముత్తైదువులందరూ ఒక్క శృతిలో పక్కుమంటూ చేసిన చిలిపి అల్లరిలా సముద్రం అంతా మాంచి హడావిడిగా ఉంది.

ఆ అల్లరి సముద్రానికి అవతలనుంచి రావాలి తన శ్రీధర్. అందుకే ఒడ్డున ఉన్న ఆ మేడమీద నిలబడి పొద్దుటినుంచి ఇప్పటి దాకా సముద్రంలోకి ఒక్క వరసని చూస్తోంది. జ్యోత్స్న సముద్రంమీద కనిపించే ప్రతీ పల్లవి మచ్చా ఓడగా రూపు దాలుస్తుంది. ఆశతో అంచనాలు వేస్తూ నిమిషాల్ని యుగాలుగా గడుపుతోంది.


అతిభద్రంగా దాచుకొన్న శ్రీధర్ రాసిన ఉత్తరాల్ని ఇప్పటికి ఎన్నిసార్లు తీసి చదువుకుని గుండెలకి హత్తుకొని తిరిగి దాచుకుందో

ఏమైనా సరే ఈ రోజుకి వచ్చితీరతానని రాశాడు. పద్దెనిమిదేళ్ళ తీయ తలపుల బరువుతో తలవంచుకొని సిగ్గుగా ఏడాది క్రితం ఇదేరోజున తలుపు దగ్గర నిలబడ్డ జ్యోత్స్నని మధురంగా ఊహించుకుంటూ మరీ వస్తానన్నాడు. కెప్టెన్ కాదంటే బతిమాలుకొని అయినా ఈ రోజుకి ఓడ విశాఖపట్నం వచ్చి వాలేలాగా చూస్తానన్నాడు. ఇంత ఇలా రాశాక, రాకుండా ఉంటాడా!

వస్తాడు. తన శ్రీధర్ తప్పకుండా వస్తాడు. ఇన్నాళ్ళుగా నిరీక్షించిన తాను ఇంక ఎంత సేపో ఎదురు చూడనక్కరలేదు. ఎన్నాళ్ళనుంచి ఎదురు చూసింది తాను!

ఆరు నెలలనుంచి. నూట ఎనభై రోజులనుంచి అంటే నలభై మూడువేల... అమ్మో తలుచు

# మక్కువకే రెక్కలుంటే




తుంచేసే భయం వేస్తోంది. అలాంటిది తను ఎలా గడిపిందో ఏమో!...

అబ్బ ఇన్నాళ్ళనుంచీ ఎదురుచూడ్డం ఒక ఎత్తు ఇవ్వాళ ఎదురు చూడ్డం అంతా ఒక ఎత్తులా ఉంది. ఉదయం తెల్లారక ముందే ఉత్సాహంతో లేచి తలంటి పోసుకుని, శ్రీధర్‌కి ఇష్టమైన నీలిరంగు చీరకట్టుకుని ఒదులుగా జడ వేసుకొని అతని కోసమనే రెండు ఎర్రగులాబీలు తురుముకుంది జడలో – పొద్దున అనగా మేడ మీదికి వచ్చిన జ్యోత్స్న చంద్రోదయం అయినా ఇప్పటి వరకూ అలా సముద్రం లోకి కళ్ళు వెళ్ళేటు పుట్టేలాగా ఒక్క చరపని చూస్తూనే ఉంది. ఎన్ని ఓడలైనా వచ్చాయికాని శ్రీధర్ ఓడ మాత్రం రానే లేదు.

ఆకాశంలో చంద్రుడు తెలి మబ్బులచాటున దోబూచులాడుతున్నాడు. ప్రక్క మేడలో గడియారం బద్ధకంగా పది గంటలు కొట్టింది. జ్యోత్స్న బరువుగా నిట్టూర్చింది. అబ్బ! ఇంకా రారేమిటి! ఇంతసేపు అయినా ఇంకా రాకపోతే ఎలా? మనస్సుకి ఉత్సాహంపోయి నరాల్లో నీరసం బయలు దేరింది. తనతోపాటు తలలో గులాబులుకూడా శ్రీధర్ కోసం ఎదురు చూసి చూసి తలలువాల్చి రేకల కన్నీళ్ళు రాలుస్తున్నాయి. వెలిగించిన అగరవత్తులు తన ఓర్పులాగే ఇప్పటికి ఎన్నిసార్లు అయిపోయాయో! తిరిగి తిరిగి కొత్త ఆశతో కొత్త వాటిని వెలిగించి గజ ఏనుగకు గుచ్చి శ్రీధర్ ఇంకా వస్తాడు. ఇంకా వస్తాడు అని ఎదురుచూస్తోంది.

పొద్దుట అనగా ఎక్కిన ఈ ఆశలమేడదిగవలసిందే... ఇంకరారు!... పది దాటితే రాకూడదని ఏం వుంది?... అంత గట్టిగా వస్తానని రాశాక రాకుండా ఉంటారా?... వస్తారు... వస్తే ఈ పాటికి రావలసిందే!...

ఇలా ఆశా నిరాశల మధ్య ఊగిసలాడుతూ. లేచి ఆఖరు సారిగా అగరువత్తులు వెలిగించి వచ్చి పడకకుర్చీలో నడుం వాల్చింది జ్యోత్స్న.

ఎదురు గుండా వెన్నెల్లో మెరుస్తూ ఉద్రూతలూగుతూ సముద్రం ఎంత ఉత్సాహంగా వుంది. ఎందుకో ఈ ఉత్సాహం? శ్రీధర్‌నీ తననీ విడదీస్తూ ఇంత విశాలంగా మనమే పరుచుకొని ఉన్నాం అని! ఇలా ఉత్సాహంగా ఉన్న సముద్రం అలా వుండక మళ్ళీ ఘోష పెడుతుందెందుకు? తన మనస్సులాగే పాపం గాని హృదయంలో కూడా ఏదైనా బడబానలం దాగి ఉందా?

లోపల ఏ వ్యధ ఉన్నా పైకి మాత్రం చంద్ర కాంతిలో మిలమిలా మెరిసిపోతూ ఉత్సాహంగానే ఉంది. మల్లెల మంచంలా తెల్లగా పరుచుకున్న ఈ సముద్రం తనకానాటి జ్ఞాపకి తెస్తోంది. సరిగా ఇవాళ్టికి ఏడాదిక్రితం. అప్పుడు కూడా ఇంతే, బొండు మల్లెలు నిండుగా జల్లిన పందిరిమంచం పరిమళాలు వెదజల్లుతూ ఇలాగే ఉంది తనకీ శ్రీధర్‌కీ మధ్య.

గదిలో తలుపు దగ్గిర మందానికి ఇటు తను అటు శ్రీధర్. గుండె వేగంగా కొట్టుకొంటోంది ఏ మధురక్షణంకోసమో అణువణువులా పులకిస్తూ భయంగా భారంగా.

గదినిండా మల్లెల గుబాళింపుతో కలిసి మత్తెకిస్తున్న అగరువత్తుల వాసన!

అంతలోనే చైతన్యంకోల్పోయి తిమ్మిరెక్కినట్లు మనస్సుకి ఒక సుఖమైన బాధ!

తలుచుకుంటే ఇప్పుడు పారవశ్యంలో కళ్ళు మూతలుపడుతున్నాయి.

సుఖంగా. హాయిగా.

శరీరం అంతా బరువుగా. బడలిగా ఇదీ అని చెప్పలేని ఏదో ఒక మధురభావన! తీయని ఈ బాధతో ఇలా ఎంతసేపో! ఎంతసేపో.

అంతే......అంతలో......

మెడదగ్గిర వెచ్చని ఊర్పు–

మేను ఝల్లుమంది ఏమైంది తనకీ? గుండె ఆగిందా!... రక్తప్రసరణ స్తంభించిందా?... శరీరం ఏమిటి ఇంత దూదిపింజలా... అసలు శరీరం ఉందా, కరిగి అనుభూతిగా మారిపోయిందా?... తను గాలిలో తేలిపోతూ ఎక్కడికి?... ఎటు?...

అటు .. అటు... అదేమిటి?

అంతదూరంలో నవ్వుతూ ఆకర్షణ!

తనకీ నవ్వుతూన్న, ఆ వెలుగుకీ మధ్యన కరిగిపోతున్న ఈ కాంతికెరటాలేమిటి?

ఈ కాంతిమీద ఇలా తను అనంతంగా జారుతూ, గాలిలో తేలుతూ ఆ వెలుగువైపు... నవ్వుతూన్న ఆ ఆకర్షణవైపు...అ...లా... అ...లా తే...లు.. తూ .. జా...రు తూ... ఇక్కడ ఇలా ఏదో తెలియని ఒక అవ్యక్తమైన మధురస్థితిలోకి జ్యోత్స్న కరిగిపోతూంటే.

* * *

వాయిదాలపై ట్రాన్సిస్టర్లు



రాజా

(గ్యారంటీతో)

3 బాండ్ ఆల్ వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరు నెలసరి రు. 5/– ల వాయిదాపై ప్రతి గ్రామమునకు, నగరమునకు పంపబడును. వ్రాయండి.

HIND AGENCIES (68)
Kolhapur Road, DELHI-7



కేబిన్‌లో, కిందబెర్తుమీద పడుకున్న శ్రీధర్ మత్తుగా, అయిష్టంగా కళ్ళు తెరిచాడు. పైబెర్త్ మీద పడుకున్న సర్దార్ తనకేసే గుడ్లప్పగించి చూస్తున్నట్లనిపించింది. తిరిగి మళ్ళీ కళ్ళు మూసుకుని తెరిచిన ఆ తియ్యని కల మళ్ళీ అతుక్కుంటుందేమో అని ప్రయత్నించాడు. ఊహుఁ...వరే... స్థిమితంగా కళ్ళు తెరిచాడు. సర్దార్ ఇంకా తనకేసి రెప్ప వాల్చకుండా చూస్తూనే ఉన్నాడు.

శ్రీధర్ నవ్వుతూ "ఏంభాయ్! నిద్దర్లేదా?" అంటూ హిందీలో పలకరించాడు.

సర్దార్ సమాధానం ఏంచెప్ప లేదు.

శ్రీధర్ కేసిచూడ్డమూ మానలేదు.

శ్రీధర్ ఆశ్చర్యంగా "అదేమిటి నన్నలా వింతగా చూస్తావు, ఎప్పుడూ చూడనట్లు?" అని తనని తానోమాటు పరిశీలించుకొని "ఓహో, సూటుతో పడుకున్నాననేగా?...ఈ పల్లసూటు నా పెళ్ళినాటిదిలే."

సర్దార్‌లో చలనం లేదు.

"ఏమిటి సర్దార్ అంతదీర్ఘంగా ఆలోచిస్తున్నావ్, మనం వచ్చివచ్చి ఈ సూయజ్ కాలువలో చిక్కుకుపోయాం ఏమిటి అనేనా?... ఏంచెయ్యం? ఇంతలో ఇస్రేలూ, ఈజిప్టూ తగవులాడుకుంటాయని, మనఓడ ఈసూయజ్ కాలువలో చిక్కుకుపోతుందనీ, ఈ కాలువ బాగుపడేదాకా మనకి మోక్షం లేదనీ మనం ఏమైనా ముందుగా కలగన్నామా?"



సర్దార్ ఊఁ అనలేదు ఆఁ అనలేదు. "నీకేం? నాసంగతిచూడు, ఆ మధ్య మన కెప్టెన్ చెప్పిన దాన్నిబట్టి వారంరోజుల క్రితానికే బొంబాయి వస్తామనీ, అక్కడనుంచి, కనీసం విన్నటికేనా పై ఫ్లాగ్ చేరుకుంటాననీ, ఇంటికి వారం క్రితం ఉత్తరంకూడా రాశాను. పాపం నిన్నల్లా నాభార్య ఎదురుచూసిచూసి ఉంటుంది నాకోసం" అన్నాడు శ్రీధర్ బాధగా.

"అదృష్టవంతుడివి" అప్రయత్నంగా ఏదో ఆలోచిస్తూ అన్నాడు సరాక్.

శ్రీధర్ వెంటనే తెల్లబోయి. అంతలోనే నవ్వుతుంటూ "ఎందుకంత ఈర్ష్య భాయీ! నువ్వూ పెళ్ళిచేసుకోబోతున్నావుగా ఈ వేసవిలో!" అన్నాడు.

ఈ మాటు సర్దార్ ఉలిక్కిపడి గడ్డం మూడీ, తలపాగా సర్దుకుని చేతిమున్న కడియం వెనక్కి తీసుకుంటూ, "ఆఁ! ఏమిటి? పెళ్ళా?... హూఁ...చేసుకుంటే నిన్నరాత్రిలాంటి అమ్మాయిని చేసుకోవాలి, పెళ్ళి" అన్నాడు.

"రాత్రి అమ్మాయెవరు? అ ప ఖ ప ం గ కేమిటి?" కుతూహలంగా ప్రశ్నించాడు శ్రీధర్ లేచికూచుంటూ.

"నీకు తెలియదూ?...అప్పల్లే! నువ్వు నిద్దర పోతున్నావుగా అన్నట్టు? నాకూ నిద్దరపట్టేసి ఉంటే ఆ అమ్మాయిని నేనూ చూసి ఉండక పోదును."

"ఏ అమ్మాయి?... ఏంకథ? నస్పెన్సు పెట్టి చంపక సవివరంగా చెబుదూ" అన్నాడు శ్రీధర్. సర్దార్జీ లేచికూచుని దాసింపెట్టు పేసుకుని చెప్పడం ప్రారంభించాడు... "ఇంటికి వెళ్ళలేకపోయానని తెగబాధపడి బాధపడి చివరకి నువ్వూ కింద బెర్త్‌మీద నిద్రపోయావా?... నాకు నిద్దరాక అలా కాసేపు డెక్‌మీద తిరిగి వచ్చి, కేబిన్ తలుపు దగ్గరగావేసి, పైబెర్త్‌మీద పడి వాల్చాను... ఇలా కళ్ళుమూశానో లేదో, కేబిన్ తలుపు కిర్రుమంటూ చప్పుడైంది, కళ్ళు తెరిచాను"

శ్రీధర్ ఆతురతగా వినసాగాడు. "ఓ ఇరవైఏళ్ళ అమ్మాయి నెమ్మదిగా లోపలికివచ్చి నిద్రపోతున్న నిన్నుచూసి తలఊపి ఇటూఅటూ పరకాయించింది, ఏంచేస్తుందా అని సేను కొద్దిగాచూస్తూ కళ్ళుమూసుకున్నట్లు నటించాను!

శ్రీధర్ ఊపిరి బిగపట్టి మరీ వింటున్నాడు. "ఆ సుందరి ఒంగుని నీ పెదవులమీద రెండు మూడుసారు ముద్దుపెట్టుకుని అంతలోకే బయట వాచ్‌మాన్ కేక వినిపించికాబోలు తడబడుతూ వెళ్ళిపోయింది. నీలంరంగుచీర కట్టుకొని జడలో గులాబిల పెట్టుకొని ఆ అమ్మాయి ఎంత అందంగా ఉందనీ?... ఎవరో ఆ అమ్మాయి డెక్‌మీద ఎప్పుడూ చూసిన జ్ఞాపకం లేదు. శ్రీధర్ భయ్యా! చేసుకుంటే అలాంటి అమ్మాయిని పెళ్ళిచేసుకోవాలి! లేకపోతే..." "షటప్!" కేబిన్ అదిరిపోయేలాగా అరిచాడు శ్రీధర్.

ఆ కేకకి సర్దార్ ఉలిక్కిపడ్డాడు.

శ్రీధర్ ముఖంలో కుంకుమ పండినట్లయింది. కోపంతో ఒళ్ళంతా ఊగిపోతూ, "ఆమె ఎవరో తెలుసా? ఆమె నా భార్య! నా జ్యోత్స్న! తెలివితక్కువగా వాగావంటే జాగ్రత్త" అని గర్జించాడు. సర్దార్ గతుక్కుమని శ్రీధర్ కేసి




# శుభ వార్త

*

డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును లావుపాటి వారు సన్నగను, బలహీనులు బలవంతులుగను చేయబడుదురు మధుమేహము, రక్తపుపోటు, కుష్టు, బొల్లి, కేన్సర్, సంతానము లేనివారుకూడా శ్రీ యోగి గారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు. కావలసినవారికి కాయకల్ప చికిత్సచేయబడును. ఈ చికిత్సవలన దేహములోవున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక, నూతన యౌవనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలయును.

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోస్టు,
విశాఖపట్టణము

# మక్కువకే రెక్కలుంటే

తెల్లబోయి చూశాడు.

కొంతసేపు ఎవరూ మాట్లాడలేదు.

కాస్సేపు శ్రీధర్ కోపానికి ఆశ్చర్యపోతూ "కోప్పడకు భాయీ!... ఆమె నీ భార్య అన్నావే! మరి ఆమె ఇక్కడికి ఎలావచ్చింది. ఎక్కడి సూయజ్ కాలువ, ఎక్కడి వైజాగ్!" అన్నాడు సానునయంగా.

శ్రీధర్ సర్దార్‌ని ఒకసారి ఎగాదిగాచూసి "అవును వైజాగ్ అయితేనేం వారణాసి అయితేనేం?... కలలో రావడానికి ఆశ్చర్యం ఏమిటి?" అన్నాడు.

"కలేమిటి భాయీ!" అన్నాడు మరీ ఆశ్చర్యపోతూ.

"నువ్వు ఇందాక చెప్పిందంతా నాకుపోయిన రాత్రి కలలో వచ్చిందే! నీలంరంగు చీర, ఎర్రగులాబులతో కలలో ఆమె నా దగ్గరకు వచ్చింది. కల కరిగి కళ్ళుతెరచి చూద్దునుకదా నువ్వు నాకేసి తెల్లబోయి చూస్తూ కనిపించావు"

"కలేమిటయ్యా! నా కళ్ళతోనే నేను ఆమెని చూస్తే"

"అసంభవం! నా కల నువ్వెలా చూస్తావ్!"

"మరి చూడకపోతే ఎలా చెప్పగలిగాను. ఆమె అందమైందని!"

"ఇంక ఇంతటితో ఆ ప్రస్తావన ఆపుచెయ్యి. నా భార్య అందం గురించి నువ్వు అంతగా మాట్లాడితే బాగుండలేదు. ఇంకా మాట్లాడావంటే మర్యాద దక్కదు."

అంతటితో ఆ వాదన ఆపుచేసి ఇద్దరూ కేబిన్ దాటి రాబోయారు. ఇంతలో గులాబీరేకు ఒకటి దగ్గర కనిపించి శ్రీధర్ గతుక్కుమన్నాడు

అది చూసి "ఈసారైనా నా మాట నమ్ముతావా భాయీ." అనబోయి వెంటనే శ్రీధర్ ముఖకవళికలు చూసి భయపడి మాట మధ్యలోనే ఆగిపోయాడు సర్దార్...

• •

ఆ తరవాత కొన్నాళ్ళకి ఓరోజున జ్యోత్స్న ముంగురులు సవరిస్తూ శ్రీధర్ ఇలా అన్నాడు:


"వస్తానన్నరోజుకి నేను రాలేకపోయానని నువ్వు పాపం ఎంతో నిరాశ చెందిఉంటావు కదూ!" నేనుకూడా ఆ రోజుని ఎంత బాధపడ్డానని!" చివరికి నువ్వు నాదగ్గిరికివచ్చినట్లు కలకూడా వచ్చింది. నా భార్య కలలోకి వచ్చిందయ్యా అంటే, నా స్నేహితుడు, సర్దార్ ఏమని వాదించాడో తెలుసా!... "కలేమిటి ఆమె నిజంగానే వచ్చింది నా కళ్ళారా నేను చూశాను అని! పిచ్చివాడు" అన్నాడు శ్రీధర్ నవ్వుతూ.

"ఎవరు! ఆ గెడ్డం ఉన్నతనేనా! పై బెర్త్ మీద పడుకున్నాడూ" అంది జ్యోత్స్న ఏదో జ్ఞాపకంవచ్చినట్లె.

ఆమె మాటలు వింటూండగానే శ్రీధర్ నవ్వు ఆగిపోయింది ఒక్క క్షణం మతిపోయి అమట్టునే గుడ్లప్పగించి చూస్తూ నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

"ఏవిటి!...అతను నిద్రపోతున్నట్లు జ్ఞాపకం నాకు."

"ఏవిట జ్యోత్స్నా! నీ మాటలు వింటూంటే నాకు మతిపోతోంది, భయంతో వళ్ళు జలదరిస్తోంది, ఇవన్నీ నీకెలా తెలిశాయి, ఆరోజు సర్దార్‌నాతో ఇలాగే వాదించాడు, చిత్రంగా ఉందే! కలవచ్చిందయ్యా!అంటే, అతనూ నమ్మలేదు. ఇప్పుడేమో నీవువచ్చినట్లే అనిపిస్తోందనడం. నాకు భయంతో వళ్ళు జలదరిస్తోంది, ఇద్దరూ ఒకరకమైన అనుభూతి కోసమే, తహతహలాడటంవల్ల భార్యభర్తలం కనుక మక్కువవల్ల భ్రమపడవచ్చు. మరి సర్దార్ చూశానంటే ఎలానమ్మడం." అన్నాడు కంగారుగా—





జ్యోత్స్నమాత్రం తాపీగా "మీరప్పుడు మన పెళ్ళినాటి నల్లసూటులో ఉన్నారు... అవునా." నాకేవిటో ఆరోజున మీదగ్గరికి వచ్చినట్లూ, మిమ్మల్ని చూసినట్లే అనిపిస్తోంది" అంది.

"వాట్!" అంటూ గట్టిగాఅరచి జ్యోత్స్నకేసి ఆశ్చర్యంగా చూస్తూ ఆ మట్టునే నిలబడిపోయిన శ్రీధర్‌కి,

ఎక్కడినుంచో గులాబీరేకుఒకటి పక్కన వచ్చివడ్డ వినిపించింది.

"ఏమో మక్కువకే రెక్కలుంటే!" ●

వాయిదాలపై ట్రాన్సిస్టర్లు




ప్రపంచ ప్రసిద్ధి చెందిన నేషనల్.70 3 బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు గ్యారంటీతో రు. 10/—ల నెలవారీ వాయిదాలపై పొందండి. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు, పంపబడును.

MUSIC & SOUND (A.J.V-10)
P. B. 1576. Delhi.